@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం 03, మే 2024 | పేజీలు: 04



## కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

### పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 02:

**ఈనెల13న జరిగే వరంగల్** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం మిగతా 2లో..







## బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

### లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం..:కడియం కావ్య



వరంగల్(నేటి ఫోకస్‌న్యూస్)మే 02:

**బీజేపీ పదేండ్ల పాలనలో** చరమ గీతం పాడాలి. లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య పిలుపుని చ్చారు. హనుమకొండ రాయపుర లో ముస్లిం మేధావులతో గురువా రం నిర్వహించిన సమావేశంలో డాక్టర్ కడియం కావ్యతోపాటు స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ.. పార్లమెంట్





ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పోరుగా అభివర్ణించారు. దేశాన్ని ఏకం చేసిన కాంగ్రెస్ ఒక వైపు ఉంటే ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్న బీజేపీ మరోవైపు ఉందన్నారు.నేడు దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు నీత ప్రభుత్వం ప్రయత్ని స్తోందని విమర్శించారు. ముస్లిం, క్రిస్టియన్, దళిత వ్యతిరేక్ మిగతా 2లో..





## మోదీ గ్యారంటీలకు ఈటల ష్యూరిటీ

### ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్..

ఫోకస్ న్యూస్, హైదరాబాద్:

**మెడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం** పోచారం మున్సిపల్ నారపల్లి, మహాలక్ష్మి పురం కాలనీలలో బూత్ అద్యక్షులు జగదీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ అద్యక్షులు సురేష్ నాయక్ సమక్షంలో గడప గడపకు తిరుగుతు, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోచారం మున్సిపాలిటీ ఇంచార్జీ నారపాక అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నారపాక అశోక్ మాట్లాడుతూ... ఈవీఎం పై ఉండె క్రమ సంఖ్య 2వ నెంబరుపై కమలం పువ్వు గుర్తుపై ఉన్న బాటాను ప్రెస్ చెసి అత్యదిక మెజారిటీతో బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి, ఈటల రాజేందర్ ను రెండు లక్షల ఓట్ల మెజారిటీ తో గెలిపించాలని కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలో అన్ని పార్టీల కంటే బీజేపీ పార్టీకి మంచి మెజారిటీ తీసుకురావాలని పార్లమెంట్ ఎన్నికలలో ఫిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ అనే నినాదం వాస్తవ రూపం దాల్చాలంటే ముఖ్యంగా బూత్ అధ్యక్షులు, నా సహచర మరియు తోటి కార్యకర్తలు అందరు 10 రోజులు మీ.. మీ.. బూత్ లోని ప్రతి ఇల్లును సందర్శించి మిగతా 2లో..

- గత ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మల్కాజ్గిరిని అభివృద్ధి చేయలేదు.
- ఈటెల రాజేందర్ గెలిస్తే మల్కాజ్ గిరిని మరో సింగపూర్‌లా చేస్తారు: నారపాక అశోక్

## ఆదివాసీలతో సమావేశమైన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్



బూర్గంపహాడ్, (నేటి ఫోకస్ న్యూస్)-మే 02:

**మహబూబాబాద్ పార్లమెంట్** పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండల కృష్ణ సాగరం గ్రామం లో కాంగ్రెస్ నాయకులు బాదం రమేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆదివాసుల సమావేశానికి ముఖ్య అతిధులుగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారు చత్తీస్ ఘడ్ మాజీ మంత్రి జగదల్పూర్ పార్లమెంట్ అభ్యర్థి కోవాసి మిగతా 2లో..







## ఆదివాసులతో సమావేశమైన మానుకోట కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్

(మొదటి పేజీ తరువాయి..)

లక్మ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో సుమారు 5000 మంది ఆదివాసులు ఉన్నారు. ఈ సమావేశంలో వలస దివసుల సమైక్య అధ్యక్షులు కరటం కోస, కార్యదర్శి వెట్టి బీమా, మడకం దేవా, కుంజ బద్రు, కుంజనందు, పదం రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్కే హనీఫ్, బాదం నాగిరెడ్డి, బోగల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విస్తృత ప్రచారం

పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)మే 02:

మండలం కేంద్రం లోని నారబోయిన గూడెం,వావిలాల గ్రామాలలో ప్రచారంలో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి సత్తా చాటాలి అని కడియం కావ్యని అఖండ మెజారిటీ గెలిపించాలన్నారు.. నియంత, దోపిడి పాలన నుండి పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విముక్తి పొందారని, గత 15 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నరకాన్ని అనుభవించారని, గ్రామాలను పూర్తిస్థాయిలోఅభివృద్ధి చేసే బాధ్యత నాదేనని,, ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే గ్రామాల అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులు హరిగోసపడ్డారన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని దళిత సమాజాన్ని బిఆర్ఎస్ మోసం చేసిందని, దళితులకు మూడెకరాల భూమి అని సెంటు భూమి ఇవ్వకుండా, దళితుల భూములను బిఆర్ఎస్ నాయకులు గుంజుకున్నారన్నారు.. బిఆర్ఎస్ చేసిన తప్పిదాలే రైతులకు శాపంగా మారిందని, కమిషన్ల కకృతితో రిజర్వాయర్లు, వరద కాలువలు పూర్తి చేయలేదని, రిజర్వాయర్ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు,, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## నమ్మి వచ్చిన వారికి న్యాయం చేస్తా

- చివరి వరకు గుండెల్లో పెట్టి చూసుకుంటా
- గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

నాడు %దీ=ూ% పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన రోజున తనను నమ్మి తమ పదవులకు రాజీనామాలు చేసి తన వెంట వచ్చిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో గిరిజన నాయకుడు వనపర్తి మండల మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన గిరిజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఎలక్షన్ కంటే ముందు అధికార పార్టీ బీఆర్ఎస్ మనలను ఎన్నో విధాల ఇబ్బందులకు గురి చేసిన మొక్కవోని ధైర్యంతో సేవ్ వనపర్తి నినాదంతో నియంత పాలనను ఎదిరించి భారీ మెజారిటీతో విజయం సాధించేందుకు అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్క గిరిజన సోదర సోదరీమణులందరికీ తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఇలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రైతులకు రుణమాఫీ కావాలన్నా నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా కాంగ్రెస్ పథకాలు మనకు నిరాటంకంగా అందాలన్న మనకు తోడుగా ఎంపీ అభ్యర్థి మన వాడే ఉంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి కొనసాగుతోందని మీరందరూ మన ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మీ అమూల్యమైన ఓటును వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.గిరిజన సమ్మేళనానికి చివరి క్షణంలో హాజరైన సినీ తార దివ్యవాణి ప్రసంగం ఎంతో ఆకర్షణీయంగా మారింది.

కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ వనపర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర ప్రసాద్, కౌన్సిలర్లు భాషా నాయక్, బ్రహ్మం, సుమిత్ర యాదగిరి, రమాదేవి బి కృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ విజయలక్ష్మి ప్రస్తుత మాజీ సర్పంచ్ జయంతి శంకర్ , రాధాకృష్ణ , పెద్దమందడి జెడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గిరిజన సంఘాల అధ్యక్షులు, గిరిజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

(మొదటి పేజీ తరువాయి..)

అయిన బీజేపీ రిజర్వేషన్లు తీసివేసే కుట్రలు చేస్తోందని మనుండిపడ్డారు.దేశ ప్రజలు సర్వగా ఉండాలంటే అంటే అది ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఇక్కడి ప్రతి సమస్యపై నేను మీకు అండగా ఉండి పోరాడుతావన్నారు. లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కడియం కావ్య కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రంలోని తేజర్ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన పర్వతగిరి మండల బూత్ కమిటీ, మండల విస్తృత స్థాయి సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. నా మండలం, నా ఊరు పర్వతగర అన్నారు. ఎంపీగా ఆశీర్వదిస్తే పర్వతగిరి మండలాన్ని దత్తత తీసుకుంటానన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెస్తానన్నారు. మీరు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నెది రవీందర్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హాసన్ పర్తి ఎర్రగట్టు గుట్ట వద్దగల కేఎల్ ఎన్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి రెడ్డి కృతజ్ఞత సభలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ.. రెడ్డి సంక్షేమనికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారన్నారు. అగ్రవర్గాలలో ఉన్న పేదలకు కూడ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే రెడ్డి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. అవినీతికి కేరఫ్ ఆడ్రస్ జరూరి రమేష్ అని దుయ్యబట్టారు. ఆయనకు ఓటు వేస్తే మన భూములు రాసి ఇచ్చినట్లే నన్నారు. మీ అంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి







(మొదటి పేజీ తరువాయి..)

కావ్య గెలుపు కోరుతూ పట్టణ కేంద్రంలోని బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 11,12 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని,బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, రెండు పార్టీలు కలిసి దేశం, రాష్ట్రంలో ప్రజలమధ్య ద్వేషాన్ని రగిలించి దేశాన్ని మతాలు,కులాలు ప్రాంతాల వారిగా విభజించి పరిపాలన కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతన్నాయని తెలిపారు. కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగించిన కెసిఆర్ ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే మతతత్వ బీజేపీ పార్టీని మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్ పార్టీని ఆదరించి లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్రవిభజన చట్టంలోని హామీలు నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ దేశ అభివృద్ధి,సార్వభౌమత్వం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన గాంధీ వారసుడు,దేశ వ్యాప్తంగా ప్రాణాలకు తెగించి పాదయాత్ర ద్వారా దేశ ప్రజల కష్టాలను తెలుసుకొని తీర్చే ఆలోచన, ఔదార్యం వున్న రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని,రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే తెలంగాణలో ఉన్న అన్ని పార్లమెంట్ సీట్లు గెలవాలన్నారు. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కావ్యకు పాలకుర్తి నియోజకవర్గంలో 50 వేల పైగా మెజార్టీ వచ్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇ%ఛీ%న్చార్జి పెదగాని సోమయ్య, కౌన్సిలర్లు భూసాని రాము,దొంగరి రేవతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, నాయకులు ధరావత్ సోమన్న, గంజి దేవేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటాచారి,అలువాల సోమయ్య,దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, వెంకన్న యాదవ్, రవి, రమేష్, వినోద్ కుమార్, జలగం వెంకన్న, కృష్ణమూర్తి, ప్రవీణ్ రెడ్డి, రోహిన్, మధు, మహేశ్వరి,రాణి, అనిత, యశోద పాల్గొన్నారు.

# మోదీ గ్యారంటీ ఈటల ష్యూరిటీ











(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి ఒక్క ఓటరుతో మాట్లాడాలని, దేశంలో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాలను ఓటర్లకు తెలపాలన్నారు. మోడీ మరియు ఈటల రాజేందర్ చరిష్మాతో పాటు భారతీయ జనతా పార్టీ ఓట్లు, సానుభూతి ఓట్లే కాకుండా, కాంగ్రెస్ మరియు బీ.ఆర్.ఎస్ ఓటర్లను ఆకర్షించేందుకు బూత్ స్థాయిలో మనం శాయశక్తులా ప్రయత్నం చేయాలన్నారు.

దేశం కోసం మోడీ అవలంభిస్తున్నా విధానాల పట్ల ఆకర్షితులైన నాయకులు కార్యకర్తలు మోడీ సానుభూతిపరులు అన్ని పార్టీలలోఉన్నారని, ప్రతి బూత్ లో ప్రజలతో పాటు, పార్టీలకు అతీతంగా ముఖ్యమైన నాయకులను, కార్యకర్తలందరిని కలిసేలా పార్టీ కార్యకర్తలందరూ విధిగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని తదనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవలసిందిగా చూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల్ ఎంపిపి, మేడ్చల్ అసెంబ్లీ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సురేష్ నాయక్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండె నరేష్, ఉపాధ్యక్షులు కడారి నర్సిహ్మా, కిసాన్ మోర్చ అధ్యక్షులు విరారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సరిత, స్థానిక బూత్ అధ్యక్షులు పల్లె బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోంగళ్ళ బాలేష్, యువమోర్చ నాయకులు పసుపులేటి బాబు కూమార్, దండు శివసాయి, వంశి, రిషి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీరో ఎలక్ట్రికల్ యాక్సిడెంట్ సంస్థగా మారాలని సిబ్బందికి సూచనలు ఇచ్చిన డిఈ మధుసూదన్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మే 02

ఈనెల ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ మధ్య జరుగు విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర, చిన్న వంగర మండలాల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిఇ మధుసూదన్ అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలని అరికట్టాలని, జీరో ఎలక్ట్రికల్ యాక్సిడెంట్ల సంస్థగా మార్చాలని విద్యుత్ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా సిబ్బంది విదులు నిర్వహిస్తున్నప్పుడు మొదట పాటించవలసిన బాధ్యత సూత్రాల గురించి వివరించారు. అలాగే విద్యుత్ సిబ్బందికి సేఫ్టీ ఈక్వయిప్మెంట్ అందించారు. ఈ కార్యక్రమంలో డిఈ మధుసూదన్, ఎస్ఏఓ సంతోష్ ,ఏ డి చలపతిరావు ,ఏఈలు వంశీ, యాకన్న రమేష్ బాబులు మరియు తొర్రూర్ సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

